తేదీ: డిసెంబరు 26, 2013

# బీజేపి జాతీయ అధ్యక్షులు శ్రీ రాజ్నాథ్ సింగ్ గారు ఫేస్ బుక్ లో వ్రాసిన అంశం

గుజరాత్ ప్రభుత్వం ఒకరి గుప్త విషయాలపై పరిశోధన జరిపిందని వచ్చిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం మరో విచారణ కమిషన్ ను వేయడం గుజరాత్ ప్రభుత్వ పరపతిపై చేసేదాడి మాత్రమే. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయంపై విచారిస్తున్న నేపధ్యంలో, మరో విచారణ కమోషన్ ను వేయాల్సిన అవసరం ఏమిటి?

ఈ చర్య రాజ్యాంగంలోని సంయుక్త పాలనా పద్ధతికి విరుద్ధం. ప్రజాదరణ కలిగిన, బీజేపి తరపున ప్రధాన మంత్రిత్వ అభ్యర్ధి అయిన శ్రీ నరేంద్ర మోడీ గారిని కించపరచడానికి ఇదివరకే చాలాసార్లు ప్రయత్నించారు, కానీ ప్రతి ప్రతికూల పరిస్థితిలోనూ ఆయన ఇంకా బలపడుతూ వచ్చారు.

***